308) శ్రీ

ప॥ ఏమి చెప్పే దిది యీశ్వరమాయలు। దీముప్రతిమకును త్రిజగము కలిగె ॥

చ॥ కులగోత్రంబుల మాంసపుముద్దకు। కులగోత్రంబులగుఱి గలిగె।
తొలుతతొమ్మిదగుతోలుదిత్తికిని। పిలువగ బేరును బెంపును గలిగె ॥

చ॥ నెత్తురునెమ్ములనీరుబుగ్గకును। హత్తినకర్మము లటు గలిగె।
కొత్తవెంట్రుకలగుబురులగంతికి। పొత్తులసంసారభోగము గలిగె ॥

చ॥ నానాముఖములనరములపిడుచకు। పూనినసిగ్గులు భువి గలిగె।
ఆనుక శ్రీవేంకటాధిపు డేలగ। దీనికి బ్రాణము తిరముగ గలిగె ॥